నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
శుక్రవారం
04, జులై,2025

## తొలి అడుగు.. అదుర్స్



**ఏలూరు నవభూమి:-** తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట బుధవారం నుంచి వినూత్న కార్యక్రమం తలపెట్టారు. తెలుగుదేశం శ్రేణులు ఊరూ, వాడా ఇంటి ముంగిట వాలారు. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవసరాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు. తెలుగుదేశం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలతో పాటు కూటమి ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లోనూ టీడీపీ కన్వీనర్లే తొలి అడుగుకు మార్గదర్శకం చేశారు.మంత్రి, నేతలకు ప్రజల స్వాగతం మంత్రి పార్థసారధి ప్రాతినిధ్యం వహిస్తున్న నూజివీడు నియోజకవర్గం సీతారామపురంతో సహా మరికొన్ని గ్రామాలకు వచ్చిన టీడీపీ నేతలకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. మంత్రితో సహా మిగతా నేతలు తరలిరావడమే కాకుండా పేదల ఇళ్లకు వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. చాలా సందర్భాల్లో తమకు పింఛను పెంచి ఇవ్వడం సంతోషం గా ఉందని, మందులు ఇతరత్రా ఖర్చులకు ఇప్పుడు పరాయి వాళ్లను చేయిచాచి అడగాల్సిన పనిలేదని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వైఫల్యాలను ఒక్కొక్క టిగా తొలగిస్తూ మీరు మెచ్చే విధంగా పాలన చేస్తున్నామా? లేదా అంటూ స్థానికుల నుంచి మంత్రి సమాధానాలు రాబట్టారు. ప్రభుత్వపరంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవర్గాల కోసం ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, ఇవికాక రాబోయే నెలరోజుల్లో మరిన్ని పథకాలు మీకు అందబోతున్నాయని స్థానికులకు వివరించే ప్రయత్నం చేశారు.

## రామారావు గూడెంలో సుపరిపాలనపై తొలి అడుగు పాదయాత్ర





**దెందులూరు జులై 3 నవభూమి** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి పథకాలందని వారిని వివరాలు తెలుసుకుని వారికి అర్హత ఉంటే అన్ని ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకున్నందుకే సుపరిపాలనపై తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు మండలం రామారావు గూడెం గ్రామంలో సహకార సంఘం బ్యాంకు మాజీ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధు, మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు నియోజకవర్గం అధ్యక్షులు మోత్కూరి నాని బాబులతో కలిసి సుపరిపాలనపై తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి రాజుతో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పర్వతనేని సుబ్బారావు, బాలిన కామేశ్వరరావు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దౌలూరి లక్ష్మణ్ రావు, వీరబోయిన వీరన్న, కొత్తపల్లి రాంబాబు పేరం ఏసుదాసు, కాలి గోపి , పాకనాటి గణేష్ నాగం గంగరాజు, రాజబోయిన రమేష్ కొత్తపల్లి సత్యనారాయణ తదితరులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండా బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దోసపాడులో బదిలీపై వెళ్తున్న ముగ్గురు ఉపాధ్యాయులకు ఘనసన్మానం



**దెందులూరు జులై 3 నవభూమి** దెందులూరు మండలం దోసపాడు మండల ప్రజాపరిషత్ పాఠశాలలో దీర్ఘకాలంగా పనిచేసిన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శిరీష రాణి,గౌరీ పావనీ లను దోసపాడు ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం ఆర్ వి వి ఎస్ ఎస్ ప్రసాద్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువా బొకే దండలతో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు ఎం రాజేష్ పద్మావతి సునీతా తదితరు ఉపాధ్యాయులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు

## గుడిసె క్రిష్ణమ్మ డప్పులు.. కళాకారుల స్టెప్పులు

**ఆదోని,జూలై3(నవభూమి ప్రతినిధి):** ఆదోని నియోజకవర్గం పరిధిలోని బైచిగేరి గ్రామంలోని ఎస్.సీ. కాలనీలో గురువారం తెలుగుదేశం పార్టీ నాయకురాలు గుడిసె ఆది క్రిష్ణమ్మ డప్పు కళాకారుల మధ్య ఉత్సాహంగా డప్పు మోగించారు. ఆమె మోగిస్తున్న డప్పుకు అనుగుణంగా మిగత కళాకారులు తమ డప్పులను మోగించి ఉర్రూతలూగించారు. మరికొందరు కళాకారులు డప్పుల శబ్దాలకు అనుగుణంగా స్టెప్పులు వేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సంతోష కార్యక్రమంలో గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో12 మంద కళాకారులకు ఆమె డప్పులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం డప్పు కళాకారులకు నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందిస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. మొహర్రం పండగ సందర్భంగా గ్రామస్థులంతా ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిసె ఆది క్రిష్ణమ్మతో పాటు గ్రామ నాయకులు బెస్త ఓంకార్, ఆంజనేయ, దస్తగిరి, డబ్బా రాముడు, ఖాసీం, రాజశేఖర్, అశోక్, వెంకటేష్, దేవరం, చిన్నస్వామి, అంజి,రాజు, మైనార్టీ సీనియర్ నాయకులు శాదిక్ వలి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గన్నారు.





# సుపరిపాలనపై తొలి అడుగు

- ◆ ఇంటింటి ప్రచారాన్ని చల్ల చింతలపూడిలో నిర్వహించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని
- ◆ హైస్కూల్ లోపల ఉన్న కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ఆదేశం







**దెందులూరు జులై 3 నవభూమి** చల్ల చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న స్థలం లేని పేద కుటుంబాలకు గ్రామంలో మరోచోట ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులను పార్టీ నాయకులను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశించారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే అర్హత ఉండి పథకాలు ఎవరికైనా అందకపోతే వాటిని టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి సభ్యులు అర్హులకు అన్ని పథకాలు అందేలా చూస్తూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా సుపరిపాలన వైపు అడుగులు వేయాలని దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ అన్నారు. గురువారం దెందులూరు నియోజకవర్గం స్థాయిలో దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో సుపరిపాలనపై తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్నిచల్ల చింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాదు, టిడిపి గ్రామ పార్టీ కార్యదర్శి తూంపాటి ఆంజనేయులు, యువనేత పుసులూరి యుగంధర్, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పుసులూరి సత్యనారాయణ అలియాస్ బోసు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కమ్మ శివరామకృష్ణ, యువ నేత సుంకవల్లి మధు, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చింతమనేని ప్రభాకర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత నియోజవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అందించిన పథకాలను వివరిస్తూనే సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ చింతమనేని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం చల్ల చింతలపూడి గౌడ వీధిలోని ఎన్టీఆర్ విగ్రహానికి మండల పార్టీ కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రామ గౌడ్, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు, లతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు, మోదుగుమూడి వెంకటరాజు, యర్రంశెట్టి నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, అనంతరం చింతమనేని ప్రభాకర్ ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలో పర్యటించారు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా పైపులైన్ వేసి రోడ్డు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని చింతమనేని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.క్రమంలో కొప్పాక గిరిప్రసాద్, యలమర్తి గోపి, చల్లచింతలపూడి గ్రామం లో మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్, మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుసులూరి ప్రసాద్, మోదుగుమూడి రాంబాబు, మోదుమూడి వెంకటరాజు, యర్రం నాగరాజు,తుంపాటి ఆంజనేయులు, యుగంధర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### ఎంఎల్ఏ ఎస్సీ కేసు

# కథ కంచికి ..కాదు డివిజన్ బెంచికి

- ◆ హైకోర్టులో కేసు డిస్మిస్ కాదు..డిస్పోజల్ ! ◆ కింది కోర్టులో రిట్ వేసుకోమన్న జడ్జి!
- ◆ న్యాయమూర్తి నిర్ణయం ఛాలెంజ్ ◆ చేస్తూ డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్ ◆ మేసా డేవిడ్, రీజినల్ కో ఆర్డినేటర్




**ఆదోని,జులై3(నవభూమి ప్రతినిధి):** అందరిలో ఉత్కంఠ రేపిన ఎంఎల్ఏ పార్థసారథి, తెదేపా నాయకురాలు గుడిసె ఆది క్రిష్ణమ్మల మీద ధణాపురం సర్పంచ్ వేసిన రిట్ పిటీషన్‌ను గురువారం హైకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసింది. వారిద్దరి మీద సర్పంచ్ చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎస్.సీ. కేసు రిజిస్టర్ చేయకపోవడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించిన విషయం పాఠకులకు విధితమే. చంద్రశేఖర్ దాఖలు చేసిన రిట్ పిటీషన్ మీద హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ హరినాథ్ గవర్నమెంటు ప్లీడర్ సమాధానం చెప్పాల్సిందిగా ఆదేశిస్తూ రెండు రోజులు గడువు ఇచ్చిన విషయం కూడా పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలోనే గురువారం హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ హరినాథ్ ఎదుట వాద ప్రతివాదనలు జరిగాయి. గవర్నమెంటు ప్లీడర్ మాట్లాడుతూ సదరు ధణాపురం సర్పంచ్ చంద్రశేఖర్ జిల్లా స్థాయి ఎస్.సీ., ఎస్టీ కోర్టులో రిట్ వేసుకోకుండా నేరుగా ఉన్నత న్యాయ స్థానంను ఆశ్రయించడం ఏమిటీ? ఇది కరెక్టు కాదు కనుక ముందు క్రింది స్థాయిలో తేల్చుకోవాల్సిందిగా వాదనలు వినిపించారు. గవర్నమెంటు ప్లీడర్ సమాధానంతో ఏకీభవించిన న్యాయమూర్తి ముందు జిల్లా ఎస్.సీ., ఎస్టీ కోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలు చేసుకోమని, అక్కడ న్యాయం జరగకపోతే హైకోర్టును ఆశ్రయించమని చెబుతూ కేసును మూసివేశారు. ఐతే జడ్జీ నిర్ణయంతో నివ్వెరపోయిన సర్పంచ్ చంద్రశేఖర్ సుప్రీంకోర్టు, హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తమరెడ్డిని కలసి న్యాయసలహా అడిగారు. ఆయనతో చర్చించిన అనంతరం నవభూమి ప్రతినిధి మేసా దేవిడ్‌తో సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూజిల్లా స్థాయి కోర్టును ఆశ్రయించడానికి ముందు హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సోమవారం రిట్ అప్పీల్ దాఖలు చేస్తానని తెలిపారు. సింగిల్ జడ్డి చెప్పిన నిర్ణయాన్ని సవాల్ చేస్తానన్నారు. హైకోర్టు ఛీఫ్ జస్టీస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు మరో న్యాయమూర్తి ఉండే డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్ చేస్తానన్నారు. కేసులో మెరిట్ ఉన్నప్పుడు కింది కోర్టుకు వెళ్లమంటూ కేసును డిస్పోజ్ చేయడం సబబు కాదనిపిస్తోందని, కనుక డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీల్‌ను దాఖలు చేసేందుకు నిర్ణయించుకున్నట్లు సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారు. ఐతే ఇదిలా ఉండగా ఈ కేసు అందరిలో ఎడతెగని ఉత్కంఠ రేపింది. హైకోర్టు ఏం చెబుతుందోనని నాయకులు టెన్షన్‌లో ఉండగా .. అనుచరులు అటెన్షన్‌లో ఉన్నారు. ఎంత అటెన్షన్‌లో ఉన్నారంటే " ఎంఎల్ఏ ఎస్.సీ. కేసు డిస్మిస్ ..కింది కోర్టుకు పొమ్మన్నారంటూ .." సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించారు. న్యాయం గెలిచిందంటూ ఏకంగా కేసును గెలిచినంత సంబరం వారిలో కనిపించింది. కాని వాస్తవానికి కేసు డిస్మిస్ కాదు. డిస్పోజల్ ఆఫ్! ఏంటీ రెండిరటి మధ్య తేడా? కేసు డిస్మిస్డ్ అంటే సాక్ష్యాల లేమి, తప్పులుగా దాఖలు చేయడం, న్యాయపరమైన లోపాలు ఉంటే రిట్ పిటీషన్‌ను డిస్మిస్ చేయడం జరుగుతుంది. ఒక్క మాటలో సారాంశం చెప్పాలంటే కేసును తిరస్కరించారు లేదా నిలిపివేశారు. మరి కేసు డిస్పోజల్ ఆఫ్ అంటే ఇదిఒక విస్తృత పదం. అంటే ఈ కేసుపై కోర్టు పని పూర్తి చేసింది అని. ఒక్క మాటలో సారాంశం చెప్పాలంటే కేసు పూర్తిగా ముగిసింది అని. ధణాపురం సర్పంచ్ కేసును న్యాయమూర్తి రద్దు చేయలేదు. తిరస్కరించనూలేదు. కింది స్థాయి కోర్టుకు వెళ్లమని చెబుతూ కేసును మూసేశారు. కింది కోర్టుకు వెళ్లమంటే కేసులో మెరిట్స్ ఉండొచ్చు కదా? అందుకే న్యాయమూర్తి కింది కోర్టుకు వెళ్లమని అనుకోవచ్చు కదా! ఇవేమి తెలియని వారంతా "ఎంఎల్ఏ కేసు డిస్మిస్.." అంటూ సోషల్ మీడియాలో "రంగులు" అద్దుతూ హల్‌చల్ చేశారు. ఏది ఏమయినా ఎంఎల్ఏ మీద ఎస్.సీ. కేసు కథ ఇక కంచికి చేరినట్టే అనుకుందామనుకుంటే ఇది మళ్లీ డివిజన్ బెంచికి చేరుకుంటోంది. ఇంతకూ పోలీసులు ఏమంటున్నారు? అందరి జాతకాలు చెప్పే బల్లి కుడితిలో పడ్డట్టు ఉంది పోలీసుల పరిస్థితి. ఈ ఎస్.సీ. కేసు ఎడతెగని "చక్రవాకం" టీవీ సీరియల్‌లా వాళ్ల కళ్ల ముందు మరి కొన్ని రోజులు మెదులుతూనే ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు!!









# త్వరలో పోలీస్ అకాడమీ నిర్మాణం

**ఆగిరిపల్లి, నవభూమి** మండలంలోని నుగొండపల్లిలో ఏపీ పోలీస్ అకాడమీ సెంటర్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా బుధవారం పరిశీలించారు. పోలీస్ శిక్షణ సదుపాయాలు కలిగిన ఆధునిక పోలీస్ అకాడమీ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖకు అకాడమీ ఎంతో ఉపయోగకరమ ఆయన తెలిపారు. ఆయన వెంట అదనపు డీజీపీ మధుసూదనరెడ్డి, ఐజీ జీవీజీ.అశోక్‌కుమార్, డీఐజీ (పీ అండ్ ఎల్) సత్య ఏసుబాబు, ఏలూరు ఎస్పీ కె.ప్రతాప్ శివ కిశోర్, సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డీఎస్పీ కేవీవీఎన్‌వీ.ప్రసాద్, సీఐ కె.రామకృష్ణ, తహసీల్దార్ పీఎస్వీ ప్రసాద్, ఆగిరిపల్లి ఎస్ఐ కె.శుభశేఖర్, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## దెందులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులకు ఘనసన్మానం




**దెందులూరు జులై 3 నవభూమి** బదిలీపై వెళ్లినటువంటి ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం. దెందులూరు మండలం దెందులూరు శ్రీమతి గారపాటి హేమావతి దేవి ఉన్నత పాఠశాలలో గత ఎనిమిది సంవత్సరాలగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసే పనిచేసి, బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లినటువంటి ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వల్లపట్ల విజయకుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ ఇతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించినారు, పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్లినటువంటి శ్రీ జి మల్లికార్జున రావుకి సిహెచ్ ఆశీర్వాదం కి ఎం పద్మజా కుమారి కి పాఠశాల పీడీ రాధా కి విద్యానంద్ కుమార్ కి జయ శ్రీ కి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లపట్ల విజయకుమార్ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు టీజీటీ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యార్థులు ఘనంగా సత్కరించి నారు. అలాగే వారి పోస్టుల్లోకి వచ్చినటువంటి వారికి స్వాగతం తెలియజేస్తూ వారిని కూడా సత్కరించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ గారపాటి వెంకటనారాయణ, %జూ% పల్లారెడ్డి, లావణ్య,కళ్యాణి భాస్కర్ ప్రసాద్, శ్రీనివాసరావు, సుధీర్, పద్మ కుమారి, గణేష్, ప్రభు పాల్, వరలక్ష్మి, ఉపాధ్యాయులు, పిజిటి ఉపాధ్యాయులు, గంధపాలకులు గుళ్ళపూడి వెంకటేశ్వరరావు,, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఏలూరులో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



**దెందులూరు జులై 3 నవభూమి** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల జులై 4 వ తేదీ ఉదయం 9 గంటకు లివట్లూరులి లో గల లిశ్రీ కన్వెన్షన్ సెంటర్‌లి లో దూలం నాగేశ్వర రావు ఆధ్వర్యం లో ఏలూరు జిల్లా పార్టీ , దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యం లో దెందులూరు నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడును.ఈ సమావేశం లో లిబాబు షూరిటీ మోసం గ్యారెంటీలి అనే కార్యక్రమ నీ ప్రారంభించడం జరుగుతుందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, దెందులూరు మండల వైసీపీ అధ్యక్షులు కామరెడ్డి నాని బాబు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత, ఉభయ గోదావరి జిల్లాల పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ లిబొత్స సత్యనారాయణలి ,మాజీ మంత్రివర్యులు, లికారుమూరి నాగేశ్వరరావు,పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు వంకా రవీంద్రనాథ్ పార్లమెంట్ కోఆర్డినేటర్ కారుమూరి సునీల్ కుమార్‌లి మాజీ పార్లమెంట్ సభ్యులు లికోటగిరి శ్రీధర్ మరియు నియోజకవర్గ ఇంచార్జి లు పాల్గొంటారని కావున వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం నీ విజయవంతం చేయాలని కోరుతున్నానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దెందులూరు మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు తెలిపారు

## ప్రతి ఒక్కరు దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**దెందులూరు జులై 3 నవభూమి:** ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తన దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సెయింట్ జోసెఫ్ జనరల్ కాలేజీ ప్రముఖ వైద్యురాలు త్రిపుర అన్నారు. గురువారం దెందులూరు మండలం, దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం వల్లపట్ల విజయకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ దుగ్గిరాల వైద్యులచే జడ్పీ హైస్కూల్ దెందులూరు నందు డాక్టర్ త్రిపుర నేతృత్వంలో వైద్య బృందం విద్యార్థులకు డెంటల్ పరీక్ష చేసి హాస్పిటల్ కార్డులను ఇచ్చినారు. విద్యార్థులు పండ్లను శుభ్రం చేసుకుని విధానాల్ని డెమో ఇచ్చి ఓరల్ హెల్త్ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నేడు కొండలరావు పాలెంలో నియోజవర్గ స్థాయి సమావేశం



**దెందులూరు జులై 3 నవభూమి:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల అనగా జూలై 4వ తేదీ ఉదయం 9 గంటకు లికొండరాయుడు పాలెం పార్టీ నియోజవర్గ స్థాయి వైసీపీ పార్టీ కార్యాలయంలి నందు దూలం నాగేశ్వర రావు ఆధ్వర్యం లో ఏలూరు జిల్లా మరియు కొఠారు అబ్బయ్య చౌదరి ఆధ్వర్యం లో దెందులూరు నియోజకవర్గం వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడును.ఈ సమావేశం లో లిబాబు షూరిటీ మోసం గ్యారెంటీలి అనే కార్యక్రమ నీ ప్రారంభించడం జరుగుతుంది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత, ఉభయ గోదావరి జిల్లాల పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ గౌ॥ఎ శ్రీ లిబొత్స సత్యనారాయణలి గారు,మాజీ మంత్రివర్యులు, గౌ॥ఎ శ్రీ లికారుమూరి నాగేశ్వరరావులి ,పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు లిగౌ॥ఎ శ్రీ వంకా రవీంద్రనాథ్ ,లి పార్లమెంట్ కోఆర్డినేటర్ లిగౌ॥ఎ లిశ్రీ కారుమూరి సునీల్ కుమార్ మాజీ పార్లమెంట్ సభ్యులు లికోటగిరి శ్రీధర్ మరియు నియోజకవర్గ ఇంచార్జి లు పాల్గొంటారు.కావున వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం నీ విజయవంతం చేయాలని కోరుతున్నాం



# పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలి

**బాపట్ల - నవభూమి :** పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు.పక్కా గృహ నిర్మాణాల లక్ష్యాలపై గృహ నిర్మాణ శాఖ డీఈలు,ఏఈలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో గురువారం ఆయన కలెక్టర్ ఛాంబర్‌లో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలలో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించాలని,ప్రస్తుతం లెంటిల్ దశలో ఉన్నవి స్లాబ్ దశకు,స్లాబ్ వేసినవి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాకు 8,299 పక్క గృహాల నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు.అందులో ఇప్పటివరకు 3,687 గృహాలు పూర్తిచేసిన విషయాలను అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగిలిన వాటిని ఎందుకు పూర్తి చేయలేదని మండల స్థాయి అధికారులను నిలదీశారు.మండలాల వారి నిర్దేశిత లక్ష్యాల పురోగతిపై ఆయన సమీక్షించారు.అధికారులు లక్ష్యాలను పూర్తి చేయకపోవుటకు గల కారణాలపై ఆరా తీశారు.అధికారులకు చార్జి మెమోలు ఇచ్చినప్పటికీ వారి పనితీరులో ఎటువంటి మార్పు లేదని ఆయన అసహనం వ్యక్తపరిచారు.గృహ నిర్మాణ శాఖలకు సంబంధించి రాష్ట్రస్థాయిలో 17వ స్థానంలో ఉన్న జిల్లాను 23వ స్థానానికి దిగజార్చారని ఆయన మండిపడ్డారు.నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గృహ నిర్మాణ శాఖ అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు,మండల ఈఇలు,డిఈలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గొర్రెలకు మేకలకు అందిస్తున్న నట్టల నివారణ మందులు వేయించాలి



**దెందులూరు జులై 3 నవభూమి:** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మేకల గొర్రెల పెంపకం దారులకు ఇబ్బందులు కలగకుండా ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని యాదవ సంఘం జిల్లా నాయకులు పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు అన్నారు. గురువారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోతునూరు గ్రామీణ పశువైద్య శాల వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ దొర లతో కలిసి టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, రైతు సంఘం నాయకులు గండి రాజా యాదవ సంఘం నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, ఉంద్రాజవరం టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాయ్ రాంప్రసాద్, నాయకులు కార్యకర్తలతో కలిసి గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. గొర్రెల మేకల రైతులు టిడిపి కూటమి నాయకులుపాల్గొన్నారు

## ముగతి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు





**ఎమ్మిగనూరు, జూలై 03(నవభూమి):** నందవరం మండలం ముగతి గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు గుగిరి నరసింహులు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్ ఇంటింటికి తిరిగి ఏడాదిగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తల్లికి వందనం, గ్యాస్ సబ్సిడీ, పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గొర్రెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,నరసన్న, శ్రీను, మాజీ ఉపసర్పంచ్ తయన్న, నరసింహులు, మాజీ సర్పంచ్ బాలరాజు, ప్రసాద్, కౌలుట్లయ్య, కాడబూరి, సుభాష్, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్.కోడూరు గ్రామంలో పారిశుధ్య పనులు



**మాడుగుల జులై 4 నవభూమి:** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వర్షాకాలం సమయం లో పంచాయితీ కార్యదర్శి డి.ప్రసాద్ ఆధ్వర్యం లో గురువారం ఉదయం పంచాయితీ కార్మికుల చే వ్యర్థాలు తొలగించి కాలువలను శుభ్రం చేశారు.అనంతరం త్రాగునీటి క్లోరినేషన్ చేయించారు.ఈ పనులను ఎంపిడిఓ కె.అప్పారావు పరిశీలించి , వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , నీటిని వేడి చేసుకొని త్రాగాలని ప్రజలకు సూచించారు.

## భక్తులకు రామ అవతరామలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

**మాడుగుల జులై 4 నవభూమి :** మండల కేంద్రం మాడుగులలో నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ స్వామి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు గురువారం స్వామివారు రామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.జులై 6 వ తేదీ వరకు జగన్నాథ స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. భక్తులు ప్రతి ఒక్కరు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.



### కన్నాపురంలో సుపరిపాలనపై

# తొలి అడుగు కార్యక్రమం





**దెందులూరు జులై 3 నవభూమి** "పేద ప్రజల సంక్షేమం అనేది ప్రభుత్వంలో నిరంతర ప్రక్రియ - గత వైసిపి పాలనలో ఈ ఆశయాలకు తూట్లు పొడిచి ఎన్నో పేద కుటుంబాలను ఇబ్బందులు పాలు చేశారు - కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందిస్తున్నాం": దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు."సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం కే.కన్నాపురం, తాళ్ల గోకవరం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అడుగడుగున పూల జల్లులతో మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారులిఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "ప్రభుత్వాలు మారిన ప్రజల సంక్షేమం మాత్రం ఆగకూడదు అని, వైసిపి పాలనలో అసమర్థులు, చేతకాని వ్యక్తులు అధికారంలోకి రావడం వల్ల దెందులూరు నియోజకవర్గంలో ఎన్నో పేద కుటుంబాలు తమ ఇంటి నిర్మాణ బిల్లులు పడక ఇబ్బందులు పాలయ్యారు అని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో 2014 నుంచి 19 మధ్యలో మంజూరైన పేదల ఇంటి నిర్మాణ బిల్లులతో పాటు 2019- 24 మధ్య లోని వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన పేదల ఇళ్లకు సైతం సకాలంలో బిల్లులు చెల్లిస్తూ కూటమి ప్రభుత్వంలో వారికి కూడా అండగా నిలుస్తున్నామని అన్నారు. ఇదే పేద ప్రజలకు ప్రభుత్వాలు అందించే సుపరిపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియజేశారు. సంక్షేమ పథకాల అమలును పరిశీలిస్తే కేవలం ఒక్క తాళ్ల గోకవరం గ్రామంలోనే తల్లికి వందనం ద్వారా రూ. 33 లక్షల రూపాయలు తల్లులకు అందించడం జరిగిందని, అదేవిధంగా ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు సంబంధించినటువంటి లబ్ధిని కూడా కలిపితే వెరసి మొత్తం దాదాపు 40 లక్షల రూపాయలు కేవలం తాళ్ల గోకవరం గ్రామంలోని తల్లులకు అందించడం జరుగుతుందని, ఇది ఎంతో శుభ పరిణామామని ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు...ఈ కార్యక్రమంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామ సీత పెదవేగి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, ఉప్పలపాటి రాంప్రసాద్, మండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్, నేక్కలపూడిసురేష్ బాబు, సహా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి ఎమ్మెల్యే ఆనందరావు





**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీఅధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆదేశాల మేరకు గ్రామలలో నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టిడిపి కార్యక్రమంలో భాగంగా ఉప్పలగుప్తం మండలం, వానపల్లిపాలెం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్న గౌరవ శాసనసభ్యులు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటల రామం, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ లంకె భీమరాజు, మాజీ జెడ్పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, వానపల్లిపాలెం టిడిపి గ్రామకమిటి అధ్యక్షులు సర్పంచ్ నల్ల వెంకటేశ్వరరావు బాపండు, పెయ్యల దుర్గారావు, రవణం మధు, చీకట్ల ఏసుబాబు,పెమ్మిరెడ్డి సత్యనారాయణ, మల్లాడి వెంకటరమణ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## త్వరిత చికిత్స కేంద్రంలో రెటీనా పరీక్షలు



**అనంతపురం జూలై 03 నవభూమి** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రము నందు రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుప త్రి కడప వారి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక పుట్టిన పిల్లలు, గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించి వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 మంది పిల్లలనుపరీక్షించగా ,అందులో 14 మంది పిల్లలకు సమస్య ఉన్నట్టు గుర్తించారు. వీరిని మరల రెండు వారాల తర్వాత పరీక్షించి రెటీనా మెచ్యూరిటీ పొందకపోతే వీరికి ఉచితంగా చికిత్స చేయించబడును. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. జగదీష్ , కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్స్ దివ్య , మౌనిక పాల్గొన్నారు.

### చదివే ప్రతి విద్యార్థికి

# తల్లి ఖాతాలో రూ.15 వేలు

- త్వరలో రైతు ఖాతాల్లో తొలి విడుతగా అన్నదాత సుఖీభవ డబ్బులు
- ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చే ముఖ్యమంత్రి చంద్రబాబు





**అనంతపురం జూలై 03 నవభూమి** ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15000 లు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం జమ చేస్తోందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఓడి చెరువు మండలం తుమ్మలకుంట్ల పల్లి పంచాయతీలోని తుమ్మలకుంట్ల పల్లి , తాటిమేకల పల్లి, పెద్దసానివారిపల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటి కార్యక్రమానికి వెళ్ళారు."సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం" అనే కార్యక్రమంలో భాగంగా భాగంగా ఇంటింటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు .వారి నుంచి పల్లె సింధూర సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుతలో రూ.7వేలు రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట మేరకు 90 శాతం హామీలను నెరవేర్చామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులు రూ.4000లు, రూ.6000లు, రూ.15,000లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించిందని, అంతేగాక పింఛన్ దారుడు మరణిస్తే స్పౌజ్ కింద మరుసటి నెలలో వితంతు పింఛన్ అందజేస్తామన్నారు. అలాంటి పేదల కన్నీళ్లు తుడిచి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి ఒక ధైర్యాన్ని ఇచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీకి ఉన్నారని కొనియాడారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం లో ఏడాదికి 3 గ్యాస్ సీలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నాము. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, తల్లికి వందనం, పల్లె పండుగ కార్యక్రమం కింద దాదాపు రూ.4,500 కోట్ల తో గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు . నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు.విద్యార్థులకు గణితం బోధించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తుమ్మలకుంట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి, 4 వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గణితం బోధించారు. గణితంలో స్థానం విలువ , ముఖ విలువ గణితాన్ని విద్యార్థులకు ఎమ్మెల్యే బోధించారు.ప్రభుత్వం నుంచి పాఠ్య పుస్తకాలు, బ్యాగ్ లు విద్యార్థులందరికీ అందాయా అని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు . పాఠశాలల్లో మధ్యాహ్నం మంచి భోజనం అందిస్తునారా ,గుడ్డు ,చిక్కి ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. అన్ని బాగున్నాయని విద్యార్థులు పేర్కొనడంతో అయితే మీరు బాగా చదువుకుని మంచి ప్రయోజకులు కావాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు.గొర్రెలకు నులిపురుగుల మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తుమ్మల కుంట్లపల్లి లో ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా సుధాకర్ నాయుడు అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు.

## భూగర్భ జలాల శాఖ సహాయ సంచాలకులుగా సురేష్



**బాపట్ల - నవభూమి :** భూగర్భ జలాల శాఖ సహాయ సంచాలకులుగా జి.సురేష్ బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళిని కలిసి మొక్కను అందించారు.ఇప్పటి వరకు ఇక్కడ సహాయ సంచాలకులుగా పనిచేసిన కె.రామబాలాజీ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు.గుంటూరు జిల్లా నుంచి పదోన్నతితో బదిలీపై వచ్చిన సురేష్‌కు అధికారులు,కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

### మిద్దెల హరిజనవాడ గ్రామంలోని

# స్కూలు తొలగించడం సరైన విధానం కాదు

- కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి

**కాశినాయన జూలై 3 (నవభూమి)** మండలంలోని మిద్దెల గ్రామం పాఠశాలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి గురువారం సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థి తల్లిదండ్రులను , ప్రజలను వారి బాధలను అడిగి అక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయతో విషయం అడిగి తెలుసుకున్నారు. మిద్దెల గ్రామంలోని దళితవాడలో గల ఎంపీపీ పాఠశాల నుండి మూడు , నాలుగు , ఐదు, తరగతులు గల విద్యార్థులను అక్కడి నుండి నరసాపురం , మూలపల్లె పాఠశాలలకు తరలించడంలో అంతర్వేమిటి దళితవాడలో పాఠశాల తొలగిస్తే అక్కడ పేద ప్రజలు చాలా ఇబ్బంది పడతారు . ఈ విషయంపై గ్రామ దళితుల పక్షాన తొందరలో జిల్లా కలెక్టర్ కి సమస్య తెలియపరచి ఒకటి నుంచి ఐదు వరకు తరగతులు దళితవాడలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష , రఫీ , అస్లాం, మరియు గ్రామ దళితులు పాల్గొన్నారు



## కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా కె.వీరాస్వామి రెడ్డి

**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామ పంచాయితీల కార్యదర్శులు అందరూ సమావేశమై మండల కార్యదర్శుల సంఘంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కే.వీరస్వామి రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే.షాహిన్ సుల్తాన,ట్రెజరర్‌గా ఎస్. సునీత,కార్యదర్శిగా బి.వీరేంద్ర,ఉపాధ్యక్షులుగా పిసాంబశివరావు,ఎం.సువర్చల,ఏ.మురళీ కృష్ణా రెడ్డి,ఎస్ కే షమీర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
04, జులై,2025

# ధాన్యం బకాయి చెల్లింపు

**ఏలూరు నవభూమి :** ధాన్యం కొనుగోలుతో రైతులకు చెల్లించాల్సిన మొత్తంలో బుధవారం రూ.18.58 కోట్లు విడుదలయ్యాయి. జిల్లాలో 2.70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం 2.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తం 20,523 మంది రైతుల నుంచి రూ.582.78 కోట్లు విలువైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించారు. 2,52,473 మెట్రిక్ టన్నులకు సంబంధించి 546.45 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇంకా 1324 రైతులకు రూ.36.35 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం రూ. 18.58 కోట్లు రైతుల ఖాతాలకు జమ అయ్యాయని జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతా??ధికారులు చెబుతున్నారు. మిగిలిన రూ.17.77 కోట్లు కూడా విడుదల అవుతాయని అధికారులు చెప్పారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి ధాన్యం సొమ్ములు సక్రమంగా రైతుల బ్యాంకు ఖాతాలకు చేరాయి. గత ప్రభుత్వ హ యాంలో ధాన్యం సొమ్ము నెలల తరబడి చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బం దులు పడ్డారు. కూటమి ప్రభుత్వం ధాన్యం బకాయి సొమ్ములను త్వరితగతిన విడుదల చేసింది. రబీ కొనుగోళ్లలో కూడా 48 గంటల్లో సొమ్ములు రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేయాల్సి ఉండగా 24 గంటలలోనే జమ చేశారు. చివరిగా కొనుగో లు చేసిన ధాన్యం సొమ్ము బకాయిలు పడడం జరిగింది. ఆ బకాయి సొమ్ములు కూడా విడుదల అవుతుండడంతో రైతులకు ఊరట లభించింది. మిగిలిన బకాయి సొమ్ము కూడా త్వరలో విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## బాలసదనాన్ని పరిశీలించిన ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ

### చిన్నారి బాలికలతో సరదాగా గడిపిన ఏపీ మహిళా రాష్ట్ర కమిషన్ చైర్మన్ శైలజా









**దెందులూరు జులై 3 నవభూమి** బాలికలు చిన్ననాటి నుండి క్రమశిక్షణతో పట్టుదలతో బాగా చదువుతూనే బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి పట్టుదలతో చదివితే బాలసదనం నుండి దేశంలోనే అత్యున్నత స్థాయికి వెళ్లగలరని ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజా అన్నారు. గురువారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల వసతిగృహం బాలసదనమును పెదపాడు అంగన్వాడి సెక్టార్ ఏ సి డి పి ఓ రాజశేఖర్, తాసిల్దార్ సుమతి అధికారులతో కలిసి బాలసదనను పరిశీలించారు. చిన్నారులను వసతి ఎలా ఉంది భోజనం బాగుందా సూపర్నెంట్ బాగా చూసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం చిన్నారి బాలికలతో సరదాగా గడిపారు చిన్నారి పిల్లలు డాన్సులు వేయడంతో చైర్పర్సన్ కేరింతల కొడుతూ ఆనందంగా గడిపారు. అనంతరం బాలసదనంలోని మరుగుదొడ్లను వంటశాలను బాలసదనం సూపర్నెంట్ బేబీ సరోజినీ తో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు గ్రూప్ ఫోటోలు దిగి బాలికలకు ఏదైనా సమస్యలు ఉంటే తనకు ఫోన్ చేయాలని తాను అందుబాటులో ఉంటానని సూచించారు. భోజనం వసతి ఏర్పాట్లపై చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం దెందులూరు లోని అక్షయపాత్రను ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ కారపాటి కొండయ్య చౌదరి మాజీ ఎంపీటీసీ షేక్ జహీర్ అహ్మద్, టిడిపి యువనేత మహేష్ తదితరులు ఉన్నారు.మహిళలు బాలికల జోలికొస్తే కఠినంగా వ్యవహరిస్తాం కూటమి ప్రభుత్వం మహిళల బాలికల భద్రతకు పెద్దపీటవేస్తుంది కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమంతో పాటు మహిళలు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కఠినంగా ఎవరిస్తుందని ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజా అన్నారు. మహిళా కమిషన్ మహిళా సమస్యల పరిష్కారానికి వారికి అన్ని విధాల అందుబాటులో ఉండేందుకు పూర్తి స్థయిలో కృషి చేస్తానని రాయపాటి శైలజ మీడియాతో అన్నారు

## ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన, సంతృప్తి స్థాయి పెరిగేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి

### రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్






**బాపట్ల - నవభూమి:** ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం సేకరణలో స్పందన, సంతృప్తి స్థాయి పెరిగేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి విజయానంద్ తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ సేవలు సంతృప్తికర స్థాయిలో ప్రజలకు అందాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి చెప్పారు. వీటిపై ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటి నుంచి చెత్తను తొలగించడం, గంజాయి మాదకద్రవ్యాల నిరోధం, డ్వాక్రా మహిళలకు జీవనోపాదులు కల్పించే అంశాలతో పాటు మహిళలపై వేధింపులు, దాడులు అరికట్టడం వంటి పలు అంశాలపై జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా ఉండరాదని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటం

◆ ఏడాదిగా దళిత సామాజికవర్గంపై దాడులు ◆ గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి ◆ స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం సత్తా చాటాలి

**అనంతపురం, జూలై 3 నవభూమి బ్యూరో** కూటమి ప్రభుత్వంపై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షతన ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళిత సామాజిక వర్గంపై దాడులు అధికమయ్యాయని అన్నారు. పార్టీలో ఎవరికైనా విభేధాలు ఉంటే పక్కన పెట్టి క్షేత్రస్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దళితులకు పెద్దపీట వేశారన్నారు. దళిత మహిళను హెూంమంత్రిని చేశారని గుర్తు చేశారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం ఏకంగా రూ.70 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశ చరిత్రలో "నా ఎస్సీ, నా ఎస్టీ" అంటూ దళితులను అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. వైఎస్ జగన్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామన్నారు. డిబీటీ, నాన్ డీబీటీ కింద ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. దళితులను పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు కృషి చేశామన్నారు. రాజకీయ, సామాజిక న్యాయం చేశామని తెలిపారు. పేదల పిల్లలు కూడా ఉన్నత చదువులు అభ్యసించేలా చేశామన్నారు. పోటీ ప్రపంచంలో రాణించేలా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం ప్రారంభిస్తే అప్పటి ప్రతిపక్ష నేతలు వ్యతికించిన విషయాన్ని గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పరితపించిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విజయవాడలో 205 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గౌరవించారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయని, అందరూ కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్సీ విభాగం ముందుండాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనులు పట్టుకొమ్మలని అన్నారు. దళితుల సమస్యలపైనే కాకుండా గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. రానున్న రోజుల్లో మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మరో ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, ఆ ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏమిటో చూపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయకుండా చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. దళితుల్లో నాయకత్వం లేకుండా చూడాలన్న కుట్ర జరుగుతోందని, అందులో భాగంగానే మాజీ ఎంపీ నందిగం సురేష్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరూ వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి గ్రామగ్రామానికి వెళ్లి ప్రజలకు చంద్రబాబు చేసిన మోసాలను వివరించాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి

◆ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పని చేయాలని గ్రామం లో ఉన్న పలు సమస్యలుపై గ్రామసభలో దృష్టికి తీసుకురా వటం గ్రామాభివృద్ధికి శుభపరిణామం ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు.మండలం కొత్త నందాయపాలెం గ్రామంలో జరిగిన గ్రామ సభలో గ్రామ సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి,సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావుతో పాటు కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామ సభలో దృష్టికి తీసుకురావటం సంతోషదాయకం అన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలపై ప్రజలు గళం విప్పి గ్రామ సభల దృష్టికి తీసుకువస్తే ఆయా సమస్యలపై సమిష్టిగా చర్చించుకొని నిర్ణయాలు తీసుకొని గ్రామాలను అభివృద్ధి చేయవచ్చుని సూచించారు.గ్రామ శివారులో ఉన్న పంచాయతీ హ్యాండ్ పంపును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించడం వలన గ్రామస్తులకు కలుగుతున్న ఇబ్బందిని గ్రామ సభ దృష్టికి తీసుకురాగా,సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి వెంటనే స్పందిస్తూ,దొంగిలించబడిన హ్యాండ్ పంపు స్థానంలో కొత్త హ్యాండ్ పంపు వేయిస్తామన్నారు.వీధి లైట్లు కొన్ని గాలి వాన వలన పని చేయని విషయాన్ని ప్రజలు గ్రామ సభలో తెలియజేయగా,వర్షం వలన కొంత జాప్యం అయిన మాట వాస్తవం అని అతి త్వరలో పాడైపోయిన వీధి లైట్లు సరిచేయిస్తాము అని సర్పంచ్,పంచాయతీ సెక్రటరీ మురళి రెడ్డిలు తెలిపారు.గ్రామంలో ఎస్టీ కాలనికి వెళ్ళే రోడ్డు అధ్వానంగా ఉన్న పరిస్థితిని గ్రామంలో పిల్లల చదువులకు,అంగన్వాడీ నిర్వహణకు పాఠశాల భవనాలు లేకపోవటం పదేపదే అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ప్రయోజనం లేక పోవటంతో త్వరలో బాపట్ల శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకు వెళ్ళాలి అని గ్రామ సభలో నిర్ణయించటం జరిగింది.వ్యవసాయ సీజన్ మొదలు కాబోతున్నందున ప్రతి ఒక్కరూ పంట నమోదు(క్రాప్ బుకింగ్) చేసుకోవాలి అని ఎంపీటీసీ తాండ్ర రైతులకు సూచించారు. సచివాలయంలో పని చేస్తూ అద్భుతమైన ప్రతిభ కనబరచి ఐదు సంవత్సరాల పాటు కొత్త నందాయ పాలెం గ్రామస్తులకు నిర్విరామంగా సేవలు అందించి త్వరలో బదిలీలపై వెళ్తున్న సచివాలయం సిబ్బందికి ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు గ్రామస్తులు అందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు,అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ అట్ల మురళి రెడ్డి,మాజీ సర్పంచ్ రావి రాంబాబు రెడ్డి,సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ షాకీర్ పాషను కలసిన రెడ్ క్రాస్ యూనిట్ సభ్యులు




**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం తాసిల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన షాకీర్ పాషను కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.తాసిల్దార్‌ను కలిసిన వారిలో ఇనకొల్లు పోలీస్‌రావు,పరమానంద కుమార్, ధనుంజయరావు,నరసింహారావు, రాజేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మాడుగుల జులై 4 నవభూమి :** మండలం లోని ప్రతి పంచాయితీ లో వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో పారిశుధ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ కె.అప్పారావు అన్ని పంచాయితీ లను ఆదేశించారు.గురువారం ఆయన ఎమ్.కోడూరు గ్రామం లో పంచాయితీ కార్యదర్శి డి.ప్రసాద్ తో కలిసి వర్షాల కారణంగా కాలువల్లో ఉన్న వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు తో తొలగించారు. అనంతరం త్రాగునీరు క్లోరినేషన్ చేయించి , పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశించారు. అనంతరం తడి చెత్త , పొడి చెత్త షెడ్లను కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగుకి

# ప్రజల నుంచి విశేష స్పందన

◆ సూపర్ సిక్స్ పథకాల్లో కూటమి జెట్ స్పీడ్ :ఎంపీ గంటి హరీష్ మాధుర్



**అమలాపురం. జూలై 3.(నవభూమి ప్రతినిధి)** రాష్ట్రం కష్టకాలం లో బడ్జెట్ లో ఉన్న సంక్షేమ అభివృద్ధిలో ఎక్కడా రాజీ పడకుండా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు చూసుకో పోతుందని . అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. ఆయన గురువారం అమలాపురం నియోజకవర్గంలోని. పలు గ్రామాలలో . పి గన్నవరం అంబాజీపేట మండలాల్లో. పలు గ్రామాల్లో తొండవరం లోను సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు పై వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి దూరంగా ఉన్నారని కూటమి ప్రభుత్వం రావడం ద్వారా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంపు ప్రతినెల 1వ తేదీన 4000 అందించటం వంటి ప్రయోజనాలు ఇప్పుడు ప్రజల చేతుల్లోకి వచ్చాయని వివరించారు సూపర్ సిక్స్ పథకాలు ను జెడ్ స్పీడులో అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ పథకాల్లో తల్లికి వందనం పథకంపై ప్రజల్లో విస్తృత ఆదరణ కనిపించిందని. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు త్వరలో పీపుల్ లింక్ ద్వారా ప్రతినెల 15000 నిరుద్యోగులకు భృతి ప్రాణాలుకలు సిద్ధం అన్నదాతలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20000 నిధులు పట్టణంలో ఇప్పటికే అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ ల్యాండ్ టైటిల్ లింగ్ యాక్టర్ రద్దు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తున్నాయని . ఎంపీ హరీష్ మాధుర్ వివరించారు. ప్రజా సమస్యలను నేరుగా ఆయన అడిగి తెలుసుకున్నారు సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం కోసమే పని చేస్తామని అన్నారు వైసీపీ నేతలు మాటలకి పనులకి పొంతన లేకుండా ఎక్కడ అభివృద్ధి అక్కడ ఆపేశారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేందుకు కూటమిప్రబత్వం ఎప్పుడూ ముందు ఉంటదని కూటమి ప్రభుత్వంలో అందరినీ కలుపుకొని పోతూ అందరం కలిసికట్టుతో అందుకే మేము ప్రజల్లోకి వచ్చామని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు రైల్వే పనులకు భూసేకరణలో ఎన్నో అడ్డంకులు వచ్చాయని ఆ అడ్డంకులన్నీ తొలగాయని త్వరలోనే శరవేగంగా రైల్వే పనులు మొదలవుతాయని కోనసీమ ప్రజల రైల్వే కళ త్వరలోనే నెరవేర తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నామన రాంబాబు పాల్గొనక పోవడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ప్యాలెట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం నియోజకవర్గ కోకన్వీనర్ మోకా అనంతసాగర్ మండల నియోజక వర్గాల కార్యకర్తలు నాయకురాలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

# ఎంపీ అంబికా,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు





**అనంతపురం జూలై 03 నవభూమి** కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో సెట్టూరు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అయ్యగార్లపల్లి, కనుకుర్ , మల్లేటిపల్లి, అనంపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. వారితోపాటు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, డైరెక్టర్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు ప్రజల అనేకమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకే మొదటి ప్రాధాన్యత వహిస్తూ అనేక సంక్షేమాలను, అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రజలతో అడిగి ఎంపీ తెలుసుకున్నారు.ఈ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని తెలియజేశారు. స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కూడా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా మంచినీటి సమస్యను తీరుస్తామని అన్నారు. భైరవాణి తిప్పప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయించి నియోజకవర్గంలో అన్ని చెరువులో నింపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## పిజిఆర్ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలి



**బాపట్ల - నవభూమి :** పిజిఆర్ఎస్ అర్జీలను నిబంధన అనుసరించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం సిజిఓ చిన్నారావు అమరావతి నుంచి గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పిజిఆర్ఎస్ పై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు.పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని కలెక్టర్ అన్నారు.జిల్లాలో 3,046 మంది అర్జీదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టామన్నారు.ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ గాకుండా దివ్యాంగులు,ఎస్టీలకు న్యాయం చేయాలనే దృక్పథంతో ప్రతి నెల నాలుగో శుక్రవారం ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్జీదారులు ఇబ్బందులు పడకుండా ప్రతివారం ఉచితంగా వారికి కడుపునిండా భోజనం పెడుతున్నామన్నారు.ప్రతిరోజు అర్జీలు స్వీకరించడానికి కలెక్టరేట్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని,అర్జీల పరిష్కారంపై పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. పిజిఆర్ఎస్ సమర్థంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని,క్షేత్రస్థాయిలోని అధికారులు లోపాలు సవరించుకోవాలని ఆదేశించారు. అధికారులు మీ పద్ధతి మార్చుకొని పనిచేయాలన్నారు.అధికారులు చురుగ్గా పనిచేస్తే గ్రామాలు,మండలాల్లో సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మీ చేతకానితనం,పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు రానివద్దన్నారు.మండల,క్షేత్ర స్థాయి అధికారుల పని తీరు సరిగాలేదని సీఎంఓ సిజిఓ చిన్నారావు అన్నారు.పిజిఆర్ఎస్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడండి,సమస్యను క్షుణ్ణంగా తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలని ఆయన ఆదేశించారు.మార్టూరు మండలంలో 431అర్జీలు రాగా,86 మంది నుంచి అభిప్రాయ సేకరణ చేశామన్నారు.ఆ మండలంలో 56శాతం సరిగా స్పందించడం లేదని అధికారులపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ముఖ్యంగా రెవిన్యూలో సర్వేయర్ల పనితీరు సరిగా లేదని,వారంతా పద్ధతి మార్చుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, పిజిఆర్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం

**అనంత పురం జూలై 03 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలు ఎంపిక తుది దశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ సంస్థాగత ఎన్నికల పై అర్బన్ టీడీపీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, కుమ్మర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పోతులయ్య, అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి నూతన కమిటీల ఎంపికపై చర్చించారు. నగర కమిటీ, క్లస్టర్ ఇన్చార్జిలపై కసరత్తు నిర్వహించారు. ఇప్పటికే నూతన కమిటీలు ఎంపిక తుది దశకు వచ్చిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. తొందర్లోనే నగర కమిటీ, క్లస్టర్ ఇంచార్జిలు, మరియు డివిజన్ ఇన్చార్జిలను ప్రకటిస్తామని చెప్పారు. ఇందుకోసం అందరి అభిప్రాయాలు స్వీకరించామని.. పార్టీలో కష్టపడ్డ ఏ ఒక్క నాయకునికి అన్యాయం జరగదని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై అలసత్వం వద్దు: ఫుడ్ కమిషనర్ లక్ష్మీరెడ్డి.కిరణ్‌లు





**అమలాపురం జూలై 3: (నవభూమి ప్రతినిధి)** డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు తీరుపై అలసత్వం వద్దని ఆహార కమిషన్ సభ్యులు ఈ లక్ష్మీరెడ్డి జక్కంపూడి కృష్ణకిరణ్, విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా లో. గురువారం కే గంగవరం రామచంద్రపురం మండపేట రావులపాలెం పరిధిలో మూడు పాఠశాలలు మూడు అంగన్వాడీ కేంద్రాలు రెండు రేషన్ దుకాణాలు ఒక బఫర్ గోదాం ఒక ఎం ఎల్ ఎస్ పాయింట్లు నిర్వహణ తీరు పై తనిఖీ నిర్వహించారు. మొద టిగా కోటిపల్లి అంగన్వా డి సెంటర్ తనిఖీ చేయగా అందులో లోటుపాట్లు గుర్తించి నిర్వహణ లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించా రు. అదేవిధంగా సూపర్వై జర్ నుంచి పర్యవేక్షణ లేకపోవడం గుర్తించి పర్యవేక్షణ మెరుగు పరచాలని హెచ్చరించా రు అంగన్వాడి టీచర్ కు సూపర్వైజర్ కు షోకాస్ నోటీస్ విడుదల చేసి వివరణ కోరాలను ఆదేశించారు. అనంతరం కే గంగవరం సుందరంపల్లి గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లు,పామర్రు జడ్పీ హైస్కూల్ ఎంపీపీ స్కూల్ సుందరపల్లి జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న బడి భోజన పథకం పై విద్యార్థులతో ముచ్చటిం చి పోషకాహార భోజనం రుచికరంగా తాజాగా వడ్డిస్తున్నది లేనిది ఆరా తీశారు. విద్యార్థులతో పాటు వారు భోజనాన్ని భుజించారు . అనం తరం మండపేట సివిల్సు పైల్స్ జిల్లా లెవెల్ స్టాక్ పాయింట్స్ సందర్శించి రికార్డులు తనిఖీ నిర్వ హించారు మండపేట బఫర్ గోడౌన్ మరియు రావులపాలెం మండల గోడౌన్ తనిఖీ చేసారు. పిడిఎస్ బియ్యం స్కూల్ బియ్యం తూకలు సరిగా వున్నది లేనిదీ తనిఖీ నిర్వహించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి అడపా ఉదయభాస్కర్, డి ఎం సి ఎస్ పీ శ్రీనివాస్ తూనికలు కొలతలు ఫుడ్ సెక్యూరిటీ అధికారులు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగనన్న



**అనంతపురం జూలై 03 నవభూమి** బెంగుళూరులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో, వైయస్సార్సీపీ యువ నాయకుడు ఆలూరు ఎరిస్వామి రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జగనన్న స్వయంగా కేక్ తినిపించి, ఎరిస్వామి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నగరంలో హైస్కూల్స్‌ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ భాష

**మామిడికుదురు. జులై3. నవభూమి** మామిడికుదురు మండలంలో నగరం గ్రామంలోని జడ్పీ హై,స్కూల్ ప్రైమరీ స్కూల్స్ ను గురువారం ఆయన అకస్మిక తనిఖీ . చేసిన డీఈవో షేక్ సలీం . భాష. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు విద్యా మిత్ర కిట్లు ట్లు పంపిణీ పై ఉపాధ్యాయులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో పాటు ఆయన భోజనం భుజించి విద్యార్థులను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు అలాగే ఈనెల 10వ తేదీ మెగా పేరెంట్స్ డే ను నిర్వహించేందుకు కార్యచరణ చేపట్టామని విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష తెలిపారు.





# 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించారు

- ఏడాది పాలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి పనితీరుపై ప్రజల ప్రశంసలు
- చంద్రబాబు నగర్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- తాడేపల్లి కొంపలో కూర్చొని జగన్ పాలన సాగించాడు

**అనంతపురం జూలై 03 నవభూమి** 30 ఏళ్ల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారని అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చంద్రబాబు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు– ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమకు ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొందరు చెప్పగా మరికొందరు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కొన్ని కారణాలతో పథకాలు అందని వారి వివరాలను కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి సేకరించారు. మరోవైపు గతంలో మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో తమకు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉందని ఓ మహిళ చెప్పగా దానిని పరిష్కరించడంతోపాటు కాలనీలో విద్యుత్ లైన్లన్నీ మార్చివేశారు. దీనిని గుర్తు చేస్తూ మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి అని కాలనీవాసులు అన్నారు. ఒక మహిళ ఒకింత ఉద్వేగంగా మాట్లాడుతూ గతంలో తన ఇంటి పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఉందని ప్రాణాపాయ స్థితిలో ఉన్నామని చెబితే మీరు ఐదు మంది చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి చేశారని గుర్తు చేసుకున్నారు. అదే ఎమ్మెల్యే దగ్గుపాటికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సమస్యను పరిష్కరించాలన్నారు. తాము ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను రెండు నెలల లోపు అమలు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో జగన్ రెడ్డి తాడేపల్లి కొంప నుంచి పాలన సాగిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 40 వేల కోట్లకు పైగా అమరావతిలో ఖర్చుచేసి వేగంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. 2029 కంతా అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ఐదేళ్లలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2027 కల్లా పూర్తి చేసే విధంగా పనులు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారని 8.50 లక్షల మందికి ఉద్యోగాలు కూడా కల్పించారన్నారు.



అర్బన్ నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఇచ్చారన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధిని సరిగా చెప్పుకోలేకపోయామని... ఈసారి ఆ తప్పు జరగనివ్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, మాజీ కార్పొరేటర్ రాజారావు, సరళ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర సెక్రెటరీ మోహన్ కుమార్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, బాలప్ప, ఎస్ఎం భాష, వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, వెంకటరాముడు, కొత్తకోట కాసిం, కదిరప్ప, వడ్డే భవాని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**బాపట్ల–నవభూమి:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని 14,13 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు.కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకువచ్చారు ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో అధ్వాన్నంగా ఉన్న రహదారుల పై గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ సంవత్సరకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి 20వేల కిలోమీటర్ల రోడ్లను బాగు చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చెత్త పన్నును రద్దుచేసి ప్రజలకు ఊరట కలిగించిన సంగతి గుర్తు చేశారు. 8.50 లక్షల మంది రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 13.5 వేల కోట్లు చెల్లించామన్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలన ప్రారంభించిన ఏడాదిలోపే 9లక్షల 30 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చిందని ఇప్పటికే నిరుద్యోగుల కోసం డీఎస్సీ విడుదల చేశామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించడం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలలో రూ.15 వేలు జమ చేయటం ఇప్పటికే జరిగిందని ఆగష్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించబోతున్నారని, అతి త్వరలో





నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని అన్నారు.రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతలుగా రూ.20 వేలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణం అద్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,14వ వార్డు నర్రా వీరాంజనేయులు,13వ వార్డు ప్రెసిడెంట్ బోయిన సాంబయ్య,క్లస్టర్ , యూనిట్ ,బూత్ ఇన్ ఛార్జ్ లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య సేవలు మెరుగు పరచాలి

**అనంతపురం ,జులై 3: నవభూమి** వైద్య ఆరోగ్యశాఖలో సేవల్ని మరింత గా మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని , వైద్యులు, ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వఆసుపత్రులకు వచ్చే రోగుల సేవలకు తగ్గట్టు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ .వినోద్ కుమార్, స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వివిధ అనుబంధవిభాగాలఅధికారులతోసమీక్షసమావేశంనిర్వహించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పట్ల జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ప్రతి నెల మొదటి గురువారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించడంజరుగుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికితెలియజేస్తేవాటిపరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రులలో వైద్యులు పారామెడికల్ సిబ్బందిఅందుబాటులో విధంగా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు అయిన కీటక జనిత వ్యాధులపై ప్రజలను గ్రామస్థాయి నుండి అప్రమత్తం చేసే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వానికి చెడ్డపేరుతెచ్చేలాఉండకూడదని సూచించారు. రానున్న రోజుల్లో తానే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆసుపత్రుల పనితీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. రోగులకు వైద్య సేవలు అందించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న ఆసుపత్రుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో కూడా అవసరమైన మేరకు సదుపాయాలు వసతులు తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. వైద్య వృత్తిని ఒక గొప్ప వృత్తిగా భావించిమానవ తాదృక్పథంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూవైద్య చికిత్సలు అందించాలని నిర్లక్ష్యం అజాగ్రత్త లేదా నిర్లక్ష్య వైఖరి కారణంగా రోగులకు ఎలాంటి హాని కలిగించవద్దని కలెక్టర్ సూచించారు. ఇటీవల తాను క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసినప్పుడు అక్కడ ఉన్న వైద్యసేవలు, పరిసరాల వాతావరణం సరిగా లేదని పేర్కొంటూ ఒక దశలో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. సి.హెచ్. సి ఏరియా ఆసుపత్రులలో కూడా వైద్య సేవలను అన్ని విధాల పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో వైద్య అధికారులు పర్యటిస్తూ క్రింది స్థాయి ఉద్యోగ, సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కొరకు ఇతర అభివృద్ధికి సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలన్నారు.అనంతరం వివిధ ప్రాంతాలలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, బడ్జెట్ మంజూరు, పెండింగ్ పనులకు కారణాలు తదితర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.రాయదుర్గం ,తాడిపత్రి ఏరియా హాస్పిటల్ ను అక్టోబర్ మాసంలోగా అలాగే కొన కొండ్ల ఆగస్టు మాసం ఆఖరిలోగా పూర్తి చేయాలని ఏపీ ఎం ఎస్ ఐ డి సి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రానున్న సమావేశానికి ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈ .బి .దేవి, డిసిహెచ్ఎస్ ఇన్చార్జ్ డా.దేవిడ్ , ఏపీ ఎంఎస్ఐడిసి ఈ ఈ శ్రీనివాస నాయుడు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.షారోన్ సోనియా, వైస్ ప్రిన్సిపల్ డా.శంకర్ నాయక్, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. ఆత్మారాం ప్రోగ్రాం ఆఫీసర్లు, డా.నారాయణ స్వామి, డా. శ్రీనివాసరెడ్డి, డా. విష్ణుమూర్తి, మలేరియా శాఖ అధికారి డా. ఓబులు తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించిన, సేవించినా కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ







**బాపట్ల – నవభూమి :**క్షణికానందం కోసం నూరేళ్ల జీవితాన్ని పణంగా పెడుతూ, ఎంతో మంది యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి, తమ భవిష్యత్తును స్వయంగా నాశనం చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం మరియు ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు, రైళ్లలో , పరిసర ప్రాంతాల్లో పోలీసులు, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్ , జీఆర్పీ అధికారులు , సిబ్బందితో కలిసి గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా బాపట్ల టు చీరాల, శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో కొంత దూరం ప్రయాణించి భోగిలను విస్తృత తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీసులు, ఈగిల్ టీం, రైల్వే పోలీసులు, మాదకద్రవ్యాలు గుర్తించే పోలీస్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ సర్వీస్ సెంటర్లు, బోగీలు మరియు అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి పార్సిల్‌ను అణువణువునా ముమ్మరంగా తనిఖీ చేశారు.

## వాహనాలు తనిఖీలులో సిఐ రాంబాబు

**బాపట్ల – నవభూమి :** గురువారం బాపట్ల పట్టణంలో వాహనాలు తనిఖీలు చేసిన సిఐ రాంబాబు. బాపట్ల పట్టణంలోని లోని చీల్ రోడ్ నందు బాపట్ల టౌన్ సిఐ ఆధ్వర్యంలో చెక్ చేయడం జరిగింది... మాదకద్రవ్యాలకు సంబంధించి గాని, ఇతర విషయాలు సంబంధించి గాని ఈ వెహికల్ చెకింగ్ చేయడం జరిగింది...ఈ వెహికల్ చెకింగ్ నందు బాపట్ల టౌన్ సిఐ రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు...



